# 13న జాబ్ మేళా

**మన తెలంగాణ/ సిటీబ్యూరో :** జిల్లాలోని నిరుద్యోగ యువతీ,యువకులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగాలను కల్పించుటకు ఈనెల 13న మల్లేపల్లి ఐటిఐ క్యాంపస్‌లోని ఉపాధి కార్యాలయంలో మినీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఉపాధి అధికారి లక్ష్మణ్‌కుమార్ తెలిపారు. సోమవారం ఒక ప్రకటనలో పేర్కొంటూ ఇన్నోఫ్‌సోర్స్, కాలిబ్‌హెచ్‌ఆర్, సువర్ణభూమి డెవలపర్స్,పేరం గ్రూపు కంపెనీలో పనిచేయుటకు 280 ఉద్యోగాలకు జాబ్‌మేళా ద్వారా నిర్వహించిస్తున్నట్లు చెప్పారు. పదవతరగతి, ఇంటర్, డిగ్రీ చదవిన అభ్యర్థులకు టీం లీడర్లు, హెల్పర్, సేల్స్ ఎగ్జిక్యూటివ్, కస్టమర్ సపోర్టు ఎగ్జిక్యూటివ్, బ్రాంచ్ రిలేషన్ ఆఫీసర్ ఉద్యోగాలకు ఎంపిక చేస్తామన్నారు. ఎంపికైన వారికి రూ.10 వేలు నుండి రూ. 18వేల వరకు ఇవ్వనున్నట్లు, వయస్సు 18–35 సంవత్సరాల పురుషులు,స్త్రీలు అర్హులని పేర్కొన్నారు. అర్హత గల అభ్యర్థులు తమ విద్యార్హత ధృవ పత్రాలతో జాబ్‌మేళాకు హాజరుకావాలని కోరారు. వివరాల కోసం టి. రఘుపతి యంగ్ ప్రొఫెషనల్ ఫోన్ నెం. 8247656356లకు సంప్రదించాలన్నారు.